# కీర్తన 119

ఆలెఫ్.

యెహోవా ధర్మశాస్త్రము ననుసరించి, నిర్దోషముగా నడుచుకొనువారు ధన్యులు
2 ఆయన శాసనములను గైకొనుచు, పూర్ణహృదయముతో ఆయనను వెదకువారు ధన్యులు.
3 వారు ఆయన మార్గములలో నడుచుకొనుచు ఏ పాపమును చేయరు
4 నీ ఆజ్ఞలను జాగ్రత్తగా గైకొనవలెనని నీవు మాకు ఆజ్ఞాపించియున్నావు.
5 ఆహా నీ కట్టడలను గైకొనునట్లునీ ప్రవర్తన స్థిరపడి యుండిన నెంత మేలు.
6 నీ ఆజ్ఞలన్నిటిని నేను అక్ష్యము చేయునప్పుడు, నాకు అవమానము కలుగనేరదు.
7 నీతిగల నీ న్యామవిధులను నేను నేర్చుకొనునప్పుడు, యథార్థహృదయముతో నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించెదను.
8 నీ కట్టడలను నేను గైకొందును. నన్ను బొత్తిగా విడనాడకుము.
9 యౌవనస్థులు దేనిచేత నడత శుద్ధిపరచు కొందురు! నీ వాక్యమునుబట్టి దానిని జాగ్రత్తగా చూచుకొనుట చేతనే గదా?
10 నా పూర్ణహృదయముతో నిన్ను వెదకియున్నాను. నన్ను నీ ఆజ్ఞలను విడిచి తిరుగనియ్యకుము.
11 నీ యెదుట నేను పాపము చేయకుండునట్లు, నా హృదయములో నీ వాక్యము ఉంచుకొని యున్నాను
12 యెహోవా, నీవే స్తోత్రము నొందదగివాడవు. నీకట్టడలను నాకు బోధించుము.
13 నీ నోట నీవు సెలవిచ్చిన న్యాయవిధులన్నిటిని నా పెదవులతో వివరించుదును.
14 సర్వసంపదలు దొరికినట్లు నీ శాసనముల మార్గమునుబట్టి నేను సంతోషించు చున్నాను.
15 నీ ఆజ్ఞలను నేను ధ్యానించెదను, నీ త్రోవలను మన్నించెదను.
16 నీ కట్టడలనుబట్టి నేను హర్షించెదను. నీ వాక్యమును నేను మరువక యుందును.

గీమెల్.

17 నీ సేవకుడనైన నేను బ్రదుకునట్లు నాయెడల దయారసము చూపుము నీ వాక్యమునుబట్టి నేను నడుచుకొనుచుందును.
18 నేను నీ ధర్మశాస్త్రమునందు ఆశ్చర్యమైన సంగతులను చూచునట్లు నా కన్నులు తెరువుము.
19 నేను భూమిమీద పరదేశినై యున్నాను. నీ ఆజ్ఞలను నాకు మరుగుచేయకుము.
20 నీ న్యాయవిధులమీద నాకు ఎడ తెగని ఆశ కలిగియున్నది. దానిచేత నా ప్రాణము క్షీణించుచున్నది.
21 గర్విష్ఠులను నీవు గద్దించుచున్నావు. నీ ఆజ్ఞలను విడిచి తిరుగువారు శాపగ్రస్తులు. నామీదికి రాకుండ నిందను తిరస్కానమును తొలగింపుము.
22 నేను నీ శాసనముల ననుసరించుచున్నాను. నామీదికి రాకుండ నిందను తిరస్కారమును తొలగింపుము

23 నీ అధికారులు నాకు విరోధముగా సభతీర్చి మాటలాడు కొందురు. నీ సేవకుడు నీ కట్టడలను
ధ్యానించుచుండును.
24 నీ శాసనములు నాకు సంతోషకరములు. అవి నాకు ఆలోచనకర్తలైయున్నవి.

దాలెత్.

25 నా ప్రాణము మంటిని హత్తుకొనుచున్నది. నీ వాక్యము చేత నన్ను బ్రదికింపుము.
26 నా చర్య అంతయు నేను చెప్పుకొనగా నీవు నాకు ఉత్తరమిచ్చితివి. నీ కట్టడలను నాకు బోదింపుము
27 నీ ఉపదేశమారగమును నాకు బోధపరచుము.నీ ఆశ్చర్యకార్యములను నేను ధ్యానించెదను.
28 వ్యసనమువలన నా ప్రాణము నీరైపోయెను. నీ వాక్యము చేత నన్ను స్థిరపరచుము.
29 కపటపు నడత నాకు దూరము చేయుము. నీ ఉపదేశమును నాకు దయచేయుము
30 సత్యమార్గమును నేను కోరుకొనియున్నాను. నీ న్యాయవిధులను నేను నాయెదుట పెట్టుకొనియున్నాను
31 యెహోవా, నేను నీ శాసనములను హత్తుకొని యున్నాను. నన్ను సిగ్గుపడనియ్యకుము.
32 నా హృదయమును నీవు విశాలపరచునప్పుడు, నేను నీ ఆజ్ఞలమార్గమున పరుగెత్తెదను.
33 యహోవా, నీ కట్టడలను అనుసరించుటకు నాకు నేర్పుము. అప్పుడు నేను కడమట్టుకు వాటిని
గైకొందును.
34 నీ ధర్మశాస్త్రము ననుసరించుటకు నాకు బుద్ధి దయచేయుము, అప్పుడు నా పూర్ణహృదయముతో నేను
దాని ప్రకారము నడుచుకొందును.
35 నీ ఆజ్ఞల జాడను చూచి నేను ఆనందించుచున్నాను . దానియందు నన్ను నడువజేయుము.
36 లోభముతట్టు కాక నీ శాసనములతట్టు నా హృదయము త్రిప్పుము.
37 స్వర్థమైనవాటిని చూడకుండ నా కన్నులు త్రిప్పివేయుము. మార్గములలో నడుచుకొనుటకు నన్ను
బ్రదికింపుము
38 నీ విచ్చిన వాక్యము మనుష్యులలో నీ భయమును పుట్టించుచున్నది. నీ సేవకునికి దాని స్థిరపరచుము.
39 నీ న్యాయవిధులు ఉత్తములు నాకు భయము పుట్టించుచున్న నా అవమానమును కొట్టివేయుము.
40 నీ ఉపదేశములు నాకు అధిక ప్రియములు నీతినిబట్టి నన్ను బ్రదికింపుము.

వావ్.

41 యెహోవా, నీ కనికరములు నా యొద్దకు రానిమ్ము నీ మాట,చొప్పున నీ రక్షణ రానిమ్ము
42 అప్పుడు నన్ను నిందించువారికి నేను ఉత్తరమీయగలను ఏలయనగా నీ మాట నమ్ముకొనియున్నాను.
43 నా నోటనుండి సత్యవాక్యమును ఏమాత్రమును తీసి వేయకుము. నీ న్యాయవిధులమీద నా ఆశ
నిలిపియున్నాను.
44 నిరంతరము నీ ధర్మశాస్త్రరము ననుసరించుదును నేను నిత్యము దాని ననుసరించుదును
45 నేను నీ ఉపదేశములను వెదకువాడను నిర్బంధములేక నడుచుకొందును

46 సిగ్గుపడక రాజులయెదుట నీ శాసనములను గూర్చి నేను మాటలాడెదను.

47 నీ ఆజ్ఞలనుబట్టి నేను హర్షించెదను, అవి నాకు ప్రియములు.

48 నాకు ప్రియముగానున్న నీ ఆజ్ఞలతట్టు నా చేతులెత్తెదను
నీ కట్టడలను నేను ధ్యానించుదును.

జాయిన్.

49 నీ సేవకునికి దయచేయబడిన మాట జ్ఞాపకము చేసికొనుము. దానివలన నీవు నాకు నిరీక్షణ పుట్టించియున్నావు .

50 నీ వాక్యము నన్ను బ్రదికించి యున్నది. నాబాధలో ఇదే నాకు నెమ్మది కలిగించుచునది.

51 గర్విష్ఠులు నన్ను మిగుల అపహసించిరి అయినను నీ ధర్మశాస్త్రమునుండి నేను తొలగక యున్నాను

52 యెహోవా , పూర్వకాలమునుండి యుండిన నీ న్యాయవిదులను జ్ఞాపకము చేసికొని నేను ఓదార్పు నొందితిని.

53 నీ ధర్మశాస్త్రమును విడిచి నడుచుచున్న బక్తి హీనులను చూడగా నాకు అదిక రోషము పుట్టుచున్నది

54 యాత్రికుడనైన నేను నా బసలో పాటలు పాడుటకు నీకట్టడలు హేతువులాయెను.

55 యెహోవా , రాత్రి వేళ నీ నామమును స్మరణ చేయుచున్నాను. నీ ధర్మశాస్త్రము ననుసరించి నడుచుకొనుచున్నాను

56 నీ ఉపదేశము ననుసరించి నడుచుకొనుచున్నాను. ఇదే నాకు వరముగా దయచేబడియున్నది.

హేత్.

57 యెహోవా, నీవే నా భాగము నీ వాక్యముల ననుసరించి నడుచుకొందునని నేను నిశ్చయించుకొని యున్నాను.

58 కటాక్షముంచుమని నా పూర్ణహృదయముతో నిన్ను బతిమాలుకొనుచున్నాను. నీవిచ్చిన మాటచొప్పున నన్ను కరుణింపుము.

59నా మార్గములు నేను పరిశీలన చేసికొంటిని, నీ శాసనములతట్టు మరలుకొంటిని.

60 నీ ఆజ్ఞలను అనుసరించుటకు నేను జాగుచేయక త్వరపడితిని.

61 భక్తీహీనులపాశములు నన్ను చుట్టుకొనియున్నను నీధర్మశాస్త్రమును నేను మరువలేదు

62 న్యాయమైన నీ విధులనుబట్టి నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుటకు అర్ధరాత్రి వేళ నేను మేల్కొనువాడను.

63 నీయందు భయభక్తులు గలవారందరికిని నీఉపదేశములను అనుసరించువారికిని నేను చెలికాడను.

64 యెహోవా , భూమి నీ కృపతో నిండియున్నది నీ కట్టడలను నాకు బోధింపుము.

తేత్.

65 యెహోవా , నీ మాటచొప్పున నీసేవకునికి నీవు మేలు చేసియున్నావు.

66 నేను నీ ఆజ్ఞలయందు నమ్మిక యుంచియున్నాను మంచి వివేచన మంచి జ్ఞానము నాకు నేర్పుము.

67 శ్రమకలుగక మునుపు నేను త్రోవ విడిచితిని ఇప్పుడు నీ వాక్యము ననుసరించి నడుచుకొను చున్నాను
68 నీవు దయాళుడవై మేలు చేయుచున్నావు నీ కట్టడలను నాకు బోధింపుము.
69 గర్విష్ఠులు నా మీద అబద్ధము కల్పించుదురు అయితే పూర్ణహృదయముతో నేను నీ ఉపతేశములను
అనుసరింతును.
70 వారి హృదయము క్రొవ్వువలె మందముగా ఉన్నది నేను నీ ధర్మశాస్త్రమునుబట్టి ఆనందించు చున్నాను.
71 నేను నీ కట్టడలను నేర్చుకొనునట్లు శ్రమనొంది యుండుట నాకు మేలాయెను.
72 వేలకొలది వెండి బంగారు నాణెములకంటె నీ విచ్చిన ధర్మశాస్త్రమునాకు మేలు.

యోద్.

73 నీ చేతులు నన్ను నిర్మించి నాకు రూపు ఏర్పరచెను నేను నీ ఆజ్ఞలను నేర్చుకొనునట్లు నాకు బుద్ధి
దయచేయుము.
74 నీ వాక్యముమీద నేను ఆశపెట్టుకొని యున్నాను. నీయందు భయభక్తులుగలవారు నన్ను చూచి
సంతోషింతురు
75 యెహోవా, నీ తీర్పులు న్యామమైనవనియు, విశ్వాస్యతగలవాడవై నీవు నన్ను శ్రమపరచితివనియు
నేనెరుగుదును.
76 నీ సేవకునికి నీవిచ్చిన మాటచొప్పున, నీ కృప నన్ను ఆదరించును గాక.
77 నీ ధర్మశాస్త్రము నాకు సంతోషకరము. నేను బ్రదుకునట్లు నీ కరుణాకటాక్షములు నాకు కలుగును గాక.
78 నేను నీ ఉపదేశములను ధ్యానించుచున్నాను. గర్విష్ఠులు నామీద అబద్ధములాడినందుకు వారు
సిగ్గుపడుదురు గాక.
79 నీయందు భయబక్తులుగలవారును. నీ శాసనములను తెలిసికొనువారును నా పక్షముననుందురు గాక
80 నేను సిగ్గుపడకుండునట్లు, నా హృదయము నీ కట్టడలవిషయమై నిర్ధోషమగును గాక.

కఫ్

81 నీ రక్షణ కొరకు నా ప్రాణము సొమ్మసిల్లుచున్నది. నేను నీ వాక్యముమీద ఆశపెట్టుకొని యున్నాను
82 –నన్ను ఎప్పుడు ఆదరించెదవో అని, నా కన్నులు నీవిచ్చిన మాటకొరకు కనిపెట్టి క్షీణించు చున్నవి.
83 నేను పొగ తగులుచున్న సిద్దెవలెనైతిని . అయినను నీ కట్టడలను నేను మరచుట లేదు.
84 నీ సేవకుని దినములు ఎంత కొద్దివాయెను? నన్ను తరుమువారికి నీవు తీర్పు తీర్చుట యెప్పుడు?
85 నీ ధర్మశాస్త్రము ననుసరించి గర్విష్ఠులు నన్ను చిక్కించుకొనుటకై గుంటలు త్రవ్విరి.
86 నీ ఆజ్ఞలన్నియు నమ్మదగినవి నాకు సహాయముచేయుము.
7 భూమిమీద నుండకుండ వారు నన్ను నాశనము చేయుటకు కొంచెమే తప్పెను
88 నీవు నియమించిన శాసనమును నేను అనుసరించునట్లు, నీ కృపచేత నన్ను బ్రదికింపుము

లామెడ్.

89 యెహోవా, నీ వాక్యము ఆకాశమందు నిత్యము నిలకడగా నున్నది.

90 నీ విశ్వాస్యత తరతరములుండును. నీవు భూమిని స్థాపించితివి అది స్థిరముగానున్నది
91 సమస్తము నీకు సేవచేయుచున్నవి. కావున నీ నిర్ణయముచొప్పున అవి నేటికిని స్థిరపడి యున్నవి.
92 నీ ధర్మశాస్త్రము నాకు సంతోషమియ్యనియెడల నా శ్రమయందు నేను నశించెయుందును.
93 నీ ఉపదేశమువలన నీవు నన్ను బ్రదికించితివి. నేనెన్నడును వాటిని మరువను.
94 నీ ఉపదేశములను నేను వెదుకుచున్నాను. నేను నీ వాడనే నన్ను రక్షంచుము
95 నన్ను సంహరింపవలెనని భక్తిహీనులు నా కొరకు పొంచియున్నారు
96 సకల సంపూర్ణతకు పరిమితి కలదని నేను గ్రహించియున్నాను.నీ ధర్మోపదేశము ఆపరిమితమైనది
97 నీ ధర్మశాస్త్రము నాకెంతో ప్రియముగానున్నది. దినమెల్ల నేను దానిని ధ్యానించుచున్నాను.
98 నీ ఆజ్ఞలు నిత్యము నాకు తోడుగా నున్నవి. నా శత్రువులను మించిన జ్ఞానము అవి నాకు కలుగ జేయుచున్నవి.
99 నీ శాసనములను నేను ధ్యానించుచున్నాను. కావున నా బోధకులందరికంటె నాకు విశేషజ్ఞానము కలదు
100నీ ఉపదేవములను నేను లక్ష్యము చేయుచున్నాను. కావున వృద్ధులకంటె నాకు విశేషజ్ఞానము కలదు
101నేను నీ వాక్యము ననుసరించునట్లు దుష్టమార్గములన్నిటిలోనుండి నా పాదములు తొలగించు కొనుచున్నాను
102నీవు నాకు బోధించితివి గనుక నీ న్యాయవిధులనుండి నేను తొలగకయున్నాను.
103నీ వ్యాకములు నా జిహ్వకు ఎంతో మధురములు, అవి నా నోటికి తేనెకంటె తీపిగా నున్నవి.
104నీ ఉపదేశమువలన నాకు వివేకము కలిగెను. తప్పుమార్గములన్నియు నా కసహ్యములాయెను.

నూన్.

105నీ వాక్యము నా పాదములకు దీపమును నా త్రోవకు వెలుగనై యున్నది.
106నీ న్యాయవిధులను నేననుసరించెదనని నేను ప్రమాణము చేసియున్నాను నా మాట నెరవేర్చుదును.
107యెహోవా, నేను మిక్కిలి శ్రమపడుచున్నాను, నీ మాటచొప్పున నన్ను బ్రదికింపుము
108యెహోవా, నా నోటి స్వేచ్ఛార్పణలను అంగీకరించుము. నీ న్యాయవిధులను నాకు బోధింపుము
109నా ప్రాణము ఎల్లప్పుడు నా అరచేతిలో ఉన్నది.అయినను నీ ధర్మశాస్త్రమును నేను మరువను.
110నన్ను పట్టుకొనుటకై భక్తిహేనులు ఉరియొడ్డిరి, అయినను నీ ఉపదేశములనుండి నేను తొలగి తిరుగుటలేదు.
111నీ శాసనములు నాకు హృదయానందకరములు, అవి నాకు నిత్యస్వాస్థ్యమని భావించుచున్నాను.
112నీ కట్టడలను గైకొనుటకు నా హృదయమును నేను లోపరచుకొనియున్నాను. ఇది తుదవరకు నిలుచు నిత్యనిర్ణయము.

సామెహ్.

113ద్విమనస్కులను నేను ద్వేషించుచున్నాను; నీ ధర్మశాస్త్రము నాకు ప్రీతికరము.
114నాకు మరుగుచోటు నా కేడెము నీవే; నేను నీ వాక్యముమీద ఆశపెట్టుకొనియున్నాను.

115నేను నా దేవుని ఆజ్ఞలను అనుసరించెదను; దుష్క్రియలు చేయువారలారా, నాయొద్దనుండి తొలగుడి.

116నేను బ్రదుకునట్లు నీ మాటచొప్పున నన్ను ఆదుకొనుము; నా ఆశ భంగమై నేను సిగ్గునొందక యుందును గాక.

117నాకు రక్షణకలుగునట్లు నీవు నన్ను ఉద్ధరింపుము; అప్పుడు నీ కట్టడలను నిత్యము లక్ష్యము చేసెదను.

118నీ కట్టడలను మీరిన వారినందరిని నీవు నిరాకరించుదువు వారి కపటాలోచేన మోసమే.

119భూమిమీదనున్న భక్తిహీనులనందరిని నీవు మష్టువలెలయపరచుదువు. కావున నీ శాసనములు నాకు ఇష్టమైయున్నవి

120నీ భయమువలన నా శరీరము వణకుచున్నది; నీ న్యాయవిధులకు నేనే భయపడుచున్నాను.

అయిన్.

121నేను నీతి న్యాయముల ననుసరించుచున్నాను; నన్ను బాధిఒచువారివశమున నన్ను విడిచిపెట్టకుము.

122మేలుకొరకు నీ సేవకునికి పూటపడుము. గర్విష్ఠులు నన్ను బాధింపక యుందురు గాక.

123నీ రక్షణకొరకు నీతిగల నీ మాటకొరకు కనిపెట్టుచు నా కన్నులు క్షీణించుచున్నవి.

124నీ కృపచొప్పున నీ సవకునికి మేలుచేయుము ; నీ కట్టడలను నాకు బోధింపుము

125నేను నీ సేవకుడను, నీ శాసనములను గ్రహించునట్లు నాకు జ్ఞానము కలుగజేయుము

126జనులు నీ ధర్మశాస్త్రమును నిరర్థకము చేసియున్నారు; యెహోవా తన క్రియ జరిగించుటకు ఇదే సమయము.

127బంగారుకంటెను అపరంజికంటెను నీ ఆజ్ఞలు నాకు ప్రియముగానున్నవి.

128నీ ఉపదేశములన్నియు యథార్థములని నేను వాటిని మన్నించుచున్నాను; అబద్ధమార్గములన్నియు నా కసహ్యములు.

129నీ శాసనములు ఆశ్చర్యములు; కావుననే నేను వాటిని గైకొనుచున్నాను.

130నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును; అవి తెలివిలేనివారికి తెలివి కలిగించును

131నీ ఆజ్ఞలయందైన యధిక వాంధచేత నేను నోరు తెరచి ఒగర్చుచున్నాను.

132నీ నామమును ప్రేమించువారికి నీవు చేయదగునట్లు, నాతట్టు తిరిగి నన్ను కరుణింపుము

133నీ వాక్యమునుబట్టి నా యడుగులు స్థిరపరచుము. ఏ పాపమును నన్ను ఏలనియ్యకుము.

134నీ ఉపదేశములను నేను అనుసరించునట్లు, మనుష్యుల బలాత్కారమునుండి నన్ను విమోచింపుము.

135నీ సేవకునిమీద నీ ముఖకాంతి ప్రకాశింపజేయుము; నీ కట్టడలను నాకు బోధింపుము.

136జనులు నీ ధర్మశాస్త్రము ననుసరింపకపోయినందుకు; నా కన్నీరు ఏరులై పారుచున్నది.

137యెహోవా, నీవు నీతిమంతడవు; నీ న్యాయవిధులు యథార్థములు.

138నీతినిబట్టియు పూర్ణ విశ్వాస్యతనుబట్టియు; నీ శాసనములను నీవు నియమించితివి.

139నా విరోధులు నీ వాక్యములు మరచిపోవుదురు; కావున నా ఆసక్తి నన్ను భక్షించుచున్నది.

140నీ మాట మిక్కిలి స్వచ్ఛమైనది; అది నీ సేవకునికి ప్రియమైనది.

141నేను అల్పుడను నిరాకరింపబడినవాడను; అయినను నీ ఉపదేశములను నేను మరువను.
142నీ నీతి శాశ్వతమైనది. నీ ధర్మశాస్త్రము కేవలము సత్యము
143శ్రమయు వేదనయు నన్ను పట్టియున్నవి; అయినను నీ ఆజ్ఞలు నాకు సంతోషము కలుగజేయుచున్నవి
144నీ శాసనములు శాశ్వతమైన నీతిగలవి; నేను బ్రదుకునట్లు నాకు తెలివి దయచేయుము.
145యెహోవా, హృదయపూర్వకముగా నేను మొఱ్ఱపెట్టుచున్నాను; నీ కట్టడలను నేను గైకొనునట్లు నాకు ఉత్తరమిమ్ము
146నేను నీకు మొఱ్ఱపెట్టుచున్నాను; నీ శాసనములచొప్పున నేను నడుచుకొనునట్లు నాకు ఉత్తరమిమ్ము.
147తెల్లవారకమునుపే మొఱ్ఱపెట్టితిని; నీ మాటలమీద నేను ఆశపెట్టుకొని యున్నాను
148నీవిచ్చిన వాక్యమును నేను ధ్యానించుటకై నాకన్నులు రాత్రిజాములు కాకమునుపే తెరచుకొందును.
149నీ కృపనుబట్టి నా మొఱ్ఱ ఆలకింపుము; యెహోవా, నీవాక్యవిధులనుబట్టి నన్ను బ్రదికింపుము.
150దుష్కార్యములు చేయువారును నీ ధర్మశాస్త్రమును త్రోసివేయువారును నా యొద్దకు సమీపించుచున్నారు
151యెహోవా, నీవు సమీపముగా ఉన్నావు.నీ ఆజ్ఞలన్నియు సత్యమైనవి.
152నీ శాసనములను నీవు నిత్యములుగా స్థిరపరచితివని నేను పూర్వమునుండి వాటివలననే తెలిసికొని యున్నాను.
153నేను నీ ధర్మశాస్త్రమును మరచువాడను కాను నా శ్రమను విచారించి నన్ను విడిపింపుము
154నా పక్షమున వ్యాజ్యెమాడి నన్ను విమోచింపుము; నీవిచ్చిన మాటచొప్పున నన్ను బ్రదికింపుము
155భక్తిహీనులు నీ కట్టడలను వెదుకుట లేదు; గనుక రక్షణ వారికి దూరముగా నున్నది.
156యెహోవా, నీ కనికరములు మితిలేనివి; నీ న్యాయవిధులనుబట్టి నన్ను బ్రదికింపుము
157నన్ను తరుమువారును నా విరోదులును అనేకులు. అయినను నీ న్యాయశాసనములనుండి నేను తొలగకయున్నాము
158ద్రోహులను చూచి నేను అసహ్యించుకొంటిని, నీవిచ్చిన మాటను వారు లక్ష్యపెట్టరు.
159యెహోవా, చిత్తగించుము నీ ఉపదేశములు నా కెంతో ప్రీతికరములు
160నీ వాక్య సారాంశము సత్యము. నీవు నియమించిన న్యాయవిధులన్నియు నిత్యము నిలుచును.

షీన్.

161అధికారులు నిర్నిమిత్తముగా నన్ను తరుముదురు. అయినను నీ వాక్యభయము నా హృదయమందు నిలుచుచున్నది.
162విస్తారమైన దోపుసొమ్ము సంపాదించిన వానివలె నీవిచ్చిన మాటనుబట్టి నేను సంతోషించుచున్నాను.
163అబద్ధము నాకసహ్యము అది నాకు హేయము. నీ ధర్మశాస్త్రము నాకు ప్రీతికరము.
164నీ న్యాయవిధులనుబట్టి, దినమునకు ఏడు మారులు నేను స్తుతించుచున్నాను.
165నీ ధర్మశాస్త్రమును ప్రేమించువారికి ఎంతో నెమ్మదికలదు. వారు తూలి తొట్రిల్లుటకు కారణ

మేమియులేదు
166యెహోవా, నీ రక్షణకొరకు నేను పెట్టుచున్నాను, నీ ఆజ్ఞలను అనుసరించి నడుచుకొనుచున్నాను
167నేను నీ శాసనములను బట్టి ప్రవర్తించుచున్నాను. అవి నాకు అతి ప్రియములు.
168నా మార్గములన్నియు నీ శాసనములను నేను అనుసరించుచున్నాను.
169యెహోవా, నా మొఱ్ఱ నీ సన్నిధికి వచ్చునుగాక. నీ మాట చొప్పున నాకు వివేకము నిమ్ము.
170నీవు నీ కట్టడలను నాకు బోధించుచున్నావు. నా పెదవులు నీ స్తోత్రము నుచ్చరించును
172నీ ఆజ్ఞలన్నియు న్యాయములు. నీ వాక్యమునుగూర్చి నా నాలుక పాడును.
173నేను నీ ఉపదేశములను కోరుకొనియున్నాను. నీ చెయ్యి నాకు సహాయమగును గాక.
174యెహోవా, నీ రక్షణకొరకు నేను మిగుల ఆశపడుచున్నాను. నీ ధర్మశాస్త్రము నాకు సంతోషకరము
175నీవు నన్ను బ్రదికింపుము నేను నిన్ను స్తుతించెదను. నీ న్యాయవిధులు నాకు సహాయములగును గాక
176తప్పిపోయిన గొఱ్ఱవలె నేను త్రోవవిడిచి తిరిగితిని. నీ సేవకుని వెదకి పట్టుకొనుము ఎందుకనగా
నేను నీ ఆజ్ఞలను మరచువాడను కాను.

# Psalm 119

1Blessed are the undefiled in the way, who walk in the law of the LORD.

2Blessed are they that keep his testimonies, and that seek him with the whole heart.

3They also do no iniquity: they walk in his ways.

4Thou hast commanded us to keep thy precepts diligently.

5O that my ways were directed to keep thy statutes!

6Then shall I not be ashamed, when I have respect unto all thy commandments.

7I will praise thee with uprightness of heart, when I shall have learned thy righteous judgments.

8I will keep thy statutes: O forsake me not utterly.

9Wherewithal shall a young man cleanse his way? by taking heed thereto according to thy word.

10With my whole heart have I sought thee: O let me not wander from thy commandments.

11Thy word have I hid in mine heart, that I might not sin against thee.

12Blessed art thou, O LORD: teach me thy statutes.

13With my lips have I declared all the judgments of thy mouth.

14I have rejoiced in the way of thy testimonies, as much as in all riches.

15I will meditate in thy precepts, and have respect unto thy ways.

16I will delight myself in thy statutes: I will not forget thy word.

17Deal bountifully with thy servant, that I may live, and keep thy word.

18Open thou mine eyes, that I may behold wondrous things out of thy law.

19I am a stranger in the earth: hide not thy commandments from me.

20My soul breaketh for the longing that it hath unto thy judgments at all times.

21Thou hast rebuked the proud that are cursed, which do err from thy commandments.

22Remove from me reproach and contempt; for I have kept thy testimonies.

23Princes also did sit and speak against me: but thy servant did meditate in thy statutes.

24Thy testimonies also are my delight and my counselors.

25My soul cleaveth unto the dust: quicken thou me according to thy word.

26I have declared my ways, and thou heardest me: teach me thy statutes.

27Make me to understand the way of thy precepts: so shall I talk of thy wondrous works.

28My soul melteth for heaviness: strengthen thou me according unto thy word.

29Remove from me the way of lying: and grant me thy law graciously.

30I have chosen the way of truth: thy judgments have I laid before me.

31I have stuck unto thy testimonies: O LORD, put me not to shame.

32I will run the way of thy commandments, when thou shalt enlarge my heart.

33Teach me, O LORD, the way of thy statutes; and I shall keep it unto the end.

34Give me understanding, and I shall keep thy law; yea, I shall observe it with my whole heart.

35Make me to go in the path of thy commandments; for therein do I delight.

36Incline my heart unto thy testimonies, and not to covetousness.

37Turn away mine eyes from beholding vanity; and quicken thou me in thy way.

38Stablish thy word unto thy servant, who is devoted to thy fear.

39Turn away my reproach which I fear: for thy judgments are good.

40Behold, I have longed after thy precepts: quicken me in thy righteousness.

41Let thy mercies come also unto me, O LORD, even thy salvation, according to thy word.

42So shall I have wherewith to answer him that reproacheth me: for I trust in thy word.

43And take not the word of truth utterly out of my mouth; for I have hoped in thy judgments.

44So shall I keep thy law continually for ever and ever.

45And I will walk at liberty: for I seek thy precepts.

46I will speak of thy testimonies also before kings, and will not be ashamed.

47And I will delight myself in thy commandments, which I have loved.

48My hands also will I lift up unto thy commandments, which I have loved; and I will meditate in thy statutes.

49Remember the word unto thy servant, upon which thou hast caused me to hope.

50This is my comfort in my affliction: for thy word hath quickened me.

51The proud have had me greatly in derision: yet have I not declined from thy law.

52I remembered thy judgments of old, O LORD; and have comforted myself.

53Horror hath taken hold upon me because of the wicked that forsake thy law.

54Thy statutes have been my songs in the house of my pilgrimage.

55I have remembered thy name, O LORD, in the night, and have kept thy law.

56This I had, because I kept thy precepts.

57Thou art my portion, O LORD: I have said that I would keep thy words.

58I intreated thy favour with my whole heart: be merciful unto me according to thy word.

59I thought on my ways, and turned my feet unto thy testimonies.

60I made haste, and delayed not to keep thy commandments.

61The bands of the wicked have robbed me: but I have not forgotten thy law.

62At midnight I will rise to give thanks unto thee because of thy righteous judgments.

63I am a companion of all them that fear thee, and of them that keep thy precepts.

64The earth, O LORD, is full of thy mercy: teach me thy statutes.

65Thou hast dealt well with thy servant, O LORD, according unto thy word.

66Teach me good judgment and knowledge: for I have believed thy commandments.

67Before I was afflicted I went astray: but now have I kept thy word.

68Thou art good, and doest good; teach me thy statutes.

69The proud have forged a lie against me: but I will keep thy precepts with my whole heart.

70Their heart is as fat as grease; but I delight in thy law.

71It is good for me that I have been afflicted; that I might learn thy statutes.

72The law of thy mouth is better unto me than thousands of gold and silver.

73Thy hands have made me and fashioned me: give me understanding, that I may learn thy commandments.

74They that fear thee will be glad when they see me; because I have hoped in thy word.

75I know, O LORD, that thy judgments are right, and that thou in faithfulness hast afflicted me.

76Let, I pray thee, thy merciful kindness be for my comfort, according to thy word unto thy servant.

77Let thy tender mercies come unto me, that I may live: for thy law is my delight.

78Let the proud be ashamed; for they dealt perversely with me without a cause: but I will meditate in thy precepts.

79Let those that fear thee turn unto me, and those that have known thy testimonies.

80Let my heart be sound in thy statutes; that I be not ashamed.

81My soul fainteth for thy salvation: but I hope in thy word.

82Mine eyes fail for thy word, saying, When wilt thou comfort me?

83For I am become like a bottle in the smoke; yet do I not forget thy statutes.

84How many are the days of thy servant? when wilt thou execute judgment on them that persecute me?

85The proud have digged pits for me, which are not after thy law.

86All thy commandments are faithful: they persecute me wrongfully; help thou me.

87They had almost consumed me upon earth; but I forsook not thy precepts.

88Quicken me after thy lovingkindness; so shall I keep the testimony of thy mouth.

89For ever, O LORD, thy word is settled in heaven.

90Thy faithfulness is unto all generations: thou hast established the earth, and it abideth.

91They continue this day according to thine ordinances: for all are thy servants.

92Unless thy law had been my delights, I should then have perished in mine affliction.

93I will never forget thy precepts: for with them thou hast quickened me.

94I am thine, save me: for I have sought thy precepts.

95The wicked have waited for me to destroy me: but I will consider thy testimonies.

96I have seen an end of all perfection: but thy commandment is exceeding broad.

97O how love I thy law! it is my meditation all the day.

98Thou through thy commandments hast made me wiser than mine enemies: for they are ever with me.

99I have more understanding than all my teachers: for thy testimonies are my meditation.

100I understand more than the ancients, because I keep thy precepts.

101I have refrained my feet from every evil way, that I might keep thy word.

102I have not departed from thy judgments: for thou hast taught me.

103How sweet are thy words unto my taste! yea, sweeter than honey to my mouth!

104Through thy precepts I get understanding: therefore I hate every false way.

105Thy word is a lamp unto my feet, and a light unto my path.

106I have sworn, and I will perform it, that I will keep thy righteous judgments.

[107]I am afflicted very much: quicken me, O LORD, according unto thy word.

[108]Accept, I beseech thee, the freewill offerings of my mouth, O LORD, and teach me thy judgments.

[109]My soul is continually in my hand: yet do I not forget thy law.

[110]The wicked have laid a snare for me: yet I erred not from thy precepts.

[111]Thy testimonies have I taken as an heritage for ever: for they are the rejoicing of my heart.

[112]I have inclined mine heart to perform thy statutes alway, even unto the end.

[113]I hate vain thoughts: but thy law do I love.

[114]Thou art my hiding place and my shield: I hope in thy word.

[115]Depart from me, ye evildoers: for I will keep the commandments of my God.

[116]Uphold me according unto thy word, that I may live: and let me not be ashamed of my hope.

[117]Hold thou me up, and I shall be safe: and I will have respect unto thy statutes continually.

[118]Thou hast trodden down all them that err from thy statutes: for their deceit is falsehood.

[119]Thou puttest away all the wicked of the earth like dross: therefore I love thy testimonies.

[120]My flesh trembleth for fear of thee; and I am afraid of thy judgments.

[121]I have done judgment and justice: leave me not to mine oppressors.

[122]Be surety for thy servant for good: let not the proud oppress me.

[123]Mine eyes fail for thy salvation, and for the word of thy righteousness.

[124]Deal with thy servant according unto thy mercy, and teach me thy statutes.

[125]I am thy servant; give me understanding, that I may know thy testimonies.

[126]It is time for thee, LORD, to work: for they have made void thy law.

[127]Therefore I love thy commandments above gold; yea, above fine gold.

[128]Therefore I esteem all thy precepts concerning all things to be right; and I hate every false way.

[129]Thy testimonies are wonderful: therefore doth my soul keep them.

[130]The entrance of thy words giveth light; it giveth understanding unto the simple.

[131]I opened my mouth, and panted: for I longed for thy commandments.

[132]Look thou upon me, and be merciful unto me, as thou usest to do unto those that love thy name.

[133]Order my steps in thy word: and let not any iniquity have dominion over me.

[134]Deliver me from the oppression of man: so will I keep thy precepts.

[135]Make thy face to shine upon thy servant; and teach me thy statutes.

[136]Rivers of waters run down mine eyes, because they keep not thy law.

137Righteous art thou, O LORD, and upright are thy judgments.

138Thy testimonies that thou hast commanded are righteous and very faithful.

139My zeal hath consumed me, because mine enemies have forgotten thy words.

140Thy word is very pure: therefore thy servant loveth it.

141I am small and despised: yet do not I forget thy precepts.

142Thy righteousness is an everlasting righteousness, and thy law is the truth.

143Trouble and anguish have taken hold on me: yet thy commandments are my delights.

144The righteousness of thy testimonies is everlasting: give me understanding, and I shall live.

145I cried with my whole heart; hear me, O LORD: I will keep thy statutes.

146I cried unto thee; save me, and I shall keep thy testimonies.

147I prevented the dawning of the morning, and cried: I hoped in thy word.

148Mine eyes prevent the night watches, that I might meditate in thy word.

149Hear my voice according unto thy lovingkindness: O LORD, quicken me according to thy judgment.

150They draw nigh that follow after mischief: they are far from thy law.

151Thou art near, O LORD; and all thy commandments are truth.

152Concerning thy testimonies, I have known of old that thou hast founded them for ever.

153Consider mine affliction, and deliver me: for I do not forget thy law.

154Plead my cause, and deliver me: quicken me according to thy word.

155Salvation is far from the wicked: for they seek not thy statutes.

156Great are thy tender mercies, O LORD: quicken me according to thy judgments.

157Many are my persecutors and mine enemies; yet do I not decline from thy testimonies.

158I beheld the transgressors, and was grieved; because they kept not thy word.

159Consider how I love thy precepts: quicken me, O LORD, according to thy lovingkindness.

160Thy word is true from the beginning: and every one of thy righteous judgments endureth for ever.

161Princes have persecuted me without a cause: but my heart standeth in awe of thy word.

162I rejoice at thy word, as one that findeth great spoil.

163I hate and abhor lying: but thy law do I love.

164Seven times a day do I praise thee because of thy righteous judgments.

165Great peace have they which love thy law: and nothing shall offend them.

166LORD, I have hoped for thy salvation, and done thy commandments.

167 My soul hath kept thy testimonies; and I love them exceedingly.

168 I have kept thy precepts and thy testimonies: for all my ways are before thee.

169 Let my cry come near before thee, O LORD: give me understanding according to thy word.

170 Let my supplication come before thee: deliver me according to thy word.

171 My lips shall utter praise, when thou hast taught me thy statutes.

172 My tongue shall speak of thy word: for all thy commandments are righteousness.

173 Let thine hand help me; for I have chosen thy precepts.

174 I have longed for thy salvation, O LORD; and thy law is my delight.

175 Let my soul live, and it shall praise thee; and let thy judgments help me.

176 I have gone astray like a lost sheep; seek thy servant; for I do not forget thy commandments.